


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి



◆ శిష్యుడు :- స్థిమితంగా ఉండలేకపోవడానికి **కారణం** ఏమి?

గురువు :- నీకు **ఉన్నది** 'వద్దు' అనుకోవడం, నీకు **లేనిది** 'కావాలి' అనుకోవడం.

◆ శిష్యుడు :- 30 ఏళ్లుగా సంసారాన్ని కష్టపడి **లాక్కొస్తున్నాను** స్వామి..

గురువు :- బండిని లాగే ఎద్దులకు, బండిలో ఉండే సరుకు తో **సంబంధం** లేనట్లు .,

సంసారాన్ని లాక్కొస్తున్న నీకు, సంసారంతో సంబంధమే లేదు .

◆ శిష్యుడు :- నాకు **సంస్కృతం** తెలియదు, నాకు **శాస్త్ర** పరిచయం లేదు.

సద్గురు :- నీ **అనుభవమే** నీకు శాస్త్రం, నీ అనుభవమే నీకు **ప్రమాణం.**

◆ శిష్యుడు :- జ్ఞానసిద్ధి కలిగిందంటే కామాన్ని **జయించినట్టే** కదూ..?

గురువు :- అవును. కామం పూర్తిగా నీ **స్వాధీనంలో** ఉంటుంది.

మంచి రౌతు చేతిలో ఉన్న గుర్రం వలె.

◆ శిష్యుడు :- నేను **తీర్థయాత్రలకు** వెళుతున్నాను.

గురువు :- ఏ యాత్ర అయినా సరే ఒక కలలో నుండి మరొక కలలోకి **వెళ్లడం** లాంటిదే.